జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఎక్స్ అఫీషియో ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, ఆర్.ఎం.ఎస్.ఎ.,

పశ్చిమ గోదావరి,ఏలూరు

ప్రస్తుతం: శ్రీమతి ఆర్.ఎస్. గంగా భవాని, ఎం.ఎస్.సి., బి.యిడి.,

**ఆర్.సి.నెం.46/ఆర్.ఎం.ఎస్.ఎ/2017** **తేదీ. -03-2017.**

విషయం:- విద్య - రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్, పశ్చిమ గోదావరిజిల్లా - ఆత్మ రక్షణా నైపుణ్య శిక్షణా కార్యక్రమము - 8 మరియు 9వ తరగతి చదువుసున్న బాలికలకు ఆత్మ రక్షణా నైపుణ్య శిక్షణా కార్యక్రమము పాఠశాల స్థాయిలో నిర్వహించుటకు గాను మార్గ దర్శకములు జారీ చేయుట గురుంచి.

సూచిక: 1. కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు ఎక్స్ అఫీషియో ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, ఆర్.ఎం.ఎస్.ఎ. ఆంధ్ర ప్రదేశ్,ఇబ్రహీంపట్నం వారిఉత్తర్వులు ఆర్.సి.నెం.1250/ఎ డబ్ల్యూ పి &బి/ ఆర్.ఎం.ఎస్.ఎ/2016, తేదీ. 7.2.2017 మరియు 8.2.2017.

2. ఈ కార్యాలయపు ఉత్తర్వులు ఆర్.సి.నెం. 46/ ఆర్.ఎం.ఎస్.ఎ/2017,తేదీ. 8.2.2017.

3. డైరెక్టర్, ఆర్.ఎం.ఎస్.ఎ, ఆంధ్ర ప్రదేశ్,ఇబ్రహీంపట్నం వారి మెయిల్ తేదీ. 07.3.2017.

4. ఈ కార్యాలయపు ఉత్తర్వులు ఆర్.సి.నెం. 46/ ఆర్.ఎం.ఎస్.ఎ/2017,తేదీ. 8.3.2017.

*****

సూచిక (1) ద్వారా కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు ఎక్స్ అఫీషియో ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, ఆర్.ఎం.ఎస్.ఎ. ఆంధ్ర ప్రదేశ్,ఇబ్రహీంపట్నం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారి సమన్వయముతో 2016-17 విద్యా సంవత్సరమునకు గాను అన్ని ప్రభుత్వ / జిల్లాపరిషత్/కె.జి.బి.వి.లు మరియు మోడల్ స్కూల్స్ నందు 8 మరియు 9వ తరగతులు చదువుచున్న బాలికలకు ఆత్మ రక్షణా నైపుణ్య శిక్షణా కార్యక్రమము పాఠశాల స్థాయిలో అమలుచేయుటకు నిర్ణయించి సదరు శిక్షణా కార్యక్రమమునకు సంబందించిన మార్గదర్శకములు జారీచేసియున్నారు సదరు శిక్షణా కార్యక్రమము పాఠశాల స్థాయిలో నిర్వహించుటకుగాను **"బండి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్"** (BIMA) వారికి శిక్షణా కార్యక్రమాపు భాద్యతలు అప్పగించియున్నారు

సూచిక (3) ద్వారా డైరెక్టర్, ఆర్.ఎం.ఎస్.ఎ, ఆంధ్ర ప్రదేశ్,ఇబ్రహీంపట్నం వారు సదరు శిక్షణా కార్యక్రమము పాఠశాల స్థాయిలో ది. 08-03-2017 నుండి ప్రారంబిస్తున్నట్లుగా తెలియజేస్తూ, సదరు శిక్షణా కార్యక్రమపు షెడ్యూల్ మరియు శిక్షకులు వివరములుతోపాటుగా పాఠశాలల జాబితా పంపుచూ, సదరు శిక్షణా కార్యక్రమము షెడ్యూల్ సంబందిత అన్నీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారికి మరియు ప్రిన్సిపాల్ వారికి అదే విధముగా అందరూ ఉప విద్యాశాఖాధికారులకు / మండల విద్యాశాఖాధికారులకు మరియు పాఠశాలల ఉప తనిఖీ అధికారులకు పంపవలచినదిగా తెలియజేసియున్నారు.

సూచిక (4) ద్వారా అందరూ ఉప విద్యాశాఖాధికారులకు / మండల విద్యాశాఖాధికారులకు మరియు పాఠశాలల ఉప తనిఖీ అధికారులకు పాఠశాలల జాబితాలతోపాటుగా శిక్షకులు వివరములు పంపుట జరిగినది.

పై విషయములననుసరించి జిల్లాలోని అందరూ ఉప విద్యాశాఖాధికారులకు / మండల విద్యాశాఖాధి కారులకు మరియు పాఠశాలల ఉప తనిఖీ అధికారులకు మరియు జి.సి.డి. ఓ. సర్వశిక్షాభియాన్ వారికి తెలియజేయునది ఏమనగా సదరు శిక్షణా కార్యక్రమములు అమలు జరుగుచున్న పాఠశాలలను ఉప విద్యాశాఖాధికారులు (60%), మండల విద్యాశాఖాధికారులు/పాఠశాలల ఉప తనిఖీ అధికారులు(100%)